సాక్షి చిత్తూరు

సోమవారం । 24 । జూలై । 2023



గణనాధుని దర్శనానికి 5గంటలు

కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది.

- 2లో



సర్కార్ బడుల్లో డిజిటల్ పాఠాలు

ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తోంది.బడుల్లో డిజిటల్ హంగులు సమకూరుస్తోంది.

- 2లో

	గరిష్టం	కనిష్టం
చిత్తూరు	31	26
తిరుపతి	32	26
తిరుమల	27	21
గూడూరు	32	26
నగరి	32	26

న్యూస్‌రీల్

నేడు కలెక్టరేట్‌లో స్పందన

చిత్తూరు కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో అందజేయవచ్చని పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్పందన ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. గైర్హాజరైతే శాఖాపరంగా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

నేడు పోలీసు స్పందన

చిత్తూరు అర్బన్: నగరంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎస్పీ వై.రిశాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనున్న ఆర్మ్‌డు రిజర్వు (ఏఆర్) కార్యాలయం లో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ఏవైనా సమస్యలుంటే నేరుగా తనను కలిసి మాట్లాడవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.

భక్త జనసంద్రంగా బోయకొండ



చౌడేపల్లె: పుణ్యక్షేత్రమైన శ్రీబోయకొండ గంగమ్మ ఆలయం ఆదివారం భక్తజనసంద్రంగా మారింది. తమిళనాడు, కర్ణాటక ప్రాంతాల నుంచి కూడా భక్తులు వేల సంఖ్యలో తరలి వచ్చారు. ఉదయం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. పట్టు పీతాంబరాలు, విశేష ఆభరణాలు, పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సుమారు 25 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు దేవస్థానం ఈఓ చంద్రమౌళి తెలిపారు. ఆలయం పరిసరాలు ఎటు చూసినా రద్దీగా కనిపించింది. వర్షాన్ని సైతం భక్తులు దర్శనానికి తరలివచ్చారు. కోర్కెలు తీరిన భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి మొక్కులు చెల్లించారు.



ఈ చిత్రంలో కనిపిస్తున్న వృద్ధుడు రొంపిచెర్లకు చెందిన తాతిరెడ్డి. ఇతనికి కిడ్నీ సమస్యతో పాటు బీపీ కూడా ఉంది. ఇంటి నుంచి బయటికి రాలేడు. సమీప పట్టణానికి వెళ్లి వైద్యం చేయించుకునేవాడు. ఆయనకు తోడుగా ఒక మనిషి, రవాణా ఖర్చులు భరించాల్సి వచ్చేది. ఫ్యామిలీ డాక్టర్ వచ్చాక సేవలు గడప దాటకుండా అందడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఈ ఫొటోలో వైద్యం చేయించుకుంటున్న వృద్ధురాలి పేరు హాలేమ్మ. ఈమెది యాదమరి మండలం కంద్రిగ గ్రామం. కంటి సమస్యతో కొన్నాళ్లుగా మంచానికే పరిమితమైంది. ఫ్యామిలీ ఫిజియన్ కార్యక్రమంలో ప్రతినెలా ఈమె ఇంటికే వెళ్లి డాక్టర్లు పరీక్షిస్తున్నారు. తగిన మందులు, మాత్రలు ఇస్తున్నారు. దీనిపై కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



ఈ ఫొటోలో చికిత్స పొందుతున్న బత్తెమ్మ(36)ది ఏర్పేడు మండలం, ఎండీ.పుత్తూరు దళితవాడ. దివ్యాంగురాలు. మాటలు రావు. తల్లి వెంకటమ్మ దినసరి కూలీ. బత్తెమ్మను కొన్నాళ్లు పాటు 15 కి.మీ దూరంలో ఉన్న ఏర్పేడు ఆస్పత్రిలో వైద్యం చేయించారు. తర్వాత పాపానాయుడు పేట తీసుకెళ్లేవారు. ఒక ఆర్ఎంపీని నెలలో మూడు సార్లు ఇంటికి రప్పించుకుని వైద్యపరీక్షలు చేయించేవారు. ఇందుకు రూ.300 వరకు ఖర్చు చేసేవారు. ఇప్పుడు ఫ్యామిలీ డాక్టర్‌తో ఆ భారమంతా తప్పిందని, నెలకు రెండు సార్లు వైద్యులు గడప వద్దకే వచ్చి వైద్యం చేస్తున్నారని వెంకటమ్మ ఆనందం వ్యక్తం చేస్తోంది.



పల్లెకు ఊపిరి!

పల్లెవాసుల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి ముంగిటే వైద్యసేవలను అందుబాటులోకి తీసువచ్చింది. ఫ్యామిలీ ఫిజీషియన్ పేరిట సొంతూరిలోనే చికిత్సలు పొందే అవకాశం అందించింది. గ్రామీణులకు పైసా ఖర్చు లేకుండా మందులను సైతం పంపిణీ చేస్తోంది. డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ల ద్వారా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను మరింత బలోపేతం చేసింది. వృద్ధులు.. గర్భిణులు.. బాలింతలు.. చిన్నారులతోపాటు మంచానికే పరిమితమైన రోగులు.. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు పట్టణాల్లోని ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పల్లెలోనే ఆరోగ్యసేవలు అందుకునే వెసులుబాటు కల్పించింది. ప్రజల వద్దకే పాలన అన్నట్టు.. పల్లె చెంతనే వైద్యం తీసుకురావడంపై సర్వత్రా హర్షాతిరేకరం వ్యక్తమవుతోంది.

– సాక్షి, తిరుపతి /చిత్తూరు రూరల్

- గ్రామీణ ప్రజలకు మరింత చేరువైన ఫ్యామిలీ డాక్టర్
- పల్లెముంగిటే డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు
- దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్వాంతన
- నెలకు రెండు సార్లు పల్లెకు పీహెచ్‌సీ డాక్టర్లు
- వైద్యసేవలకు క్యూకడుతున్న రోగులు

హెల్త్ క్లినిక్‌లు ఇలా...

సచివాలయాల్లో డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు ఉన్నాయి. పీహెచ్‌సీల్లో పనిచేసే వైద్యుడు 104 వాహనం ద్వారా నెలలో రెండు సార్లు హెల్త్ క్లినిక్‌లకు వస్తున్నారు. ఈ క్లినిక్ ప్రారంభం కాని చోట ప్రత్యామ్నాయ భవనంలో వైద్య పరీక్షలు చే స్తున్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ వర్కర్స్ అందుబాటులో ఉంటారు.

గతంలో ఇలా..

గతంలో ఏదైనా జబ్బు చేస్తే ముందుగా పీహెచ్‌సీకి వెళ్లేవారు. అక్కడి డాక్టర్లకు జబ్బు అర్థంకాకపోయినా, తీవ్రమైందిగా భావించినా జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి పంపించేవారు. సబ్ సెంటర్లో పరిస్థితి చెప్పనవసరం లేదు. అక్కడ ప్రాథమిక వైద్యం అందేది కాదు. జిల్లా ఆస్పత్రి, ప్రైవేటు ఆస్పత్రులకు పరుగులు పెట్టేవారు. దీర్ఘ కాలిక వ్యాధులకు, ప్రసవ సేవల కోసం తప్పనిసరిగా జిల్లా కేంద్రంలోనే వైద్యం చేయించుకోవాల్సి వచ్చేది.

రోగులకు చేస్తున్న పరీక్షలు

- గర్భ నిర్ధారణ టెస్ట్ • హిమోగ్లోబిన్ టెస్ట్
- ర్యాండమ్ గ్లూకోజ్ టెస్ట్ (షుగర్)
- మలేరియా టెస్ట్ • హెచ్ఐవీ నిర్ధారణ
- డెంగీ టెస్ట్
- మల్టీపారా యూరిన్‌స్ట్రిప్స్ (డిప్‌స్టిక్)
- అయోడిన్‌టెస్ట్ • వాటర్ టెస్టింగ్
- హెపటైటిస్ బీ నిర్ధారణ
- ఫైలేరియాసిస్ టెస్ట్ • సిఫ్లిస్ ర్యాపిడ్ టెస్ట్
- విజువల్ ఇన్‌స్పెక్షన్స్ • స్పుటమ్ (ఏఎఫ్‌బీ)

పల్లె వైద్యం ఇలా...

- ఉదయం 9 గంటలకే హెల్త్ సెంటర్లకు చేరుకుని మధ్యాహ్నం వరకు ఓపీ సేవలు చూస్తున్నారు. మధ్యాహ్నం నుంచి ఊరు బాగోగులు, మంచం పట్టిన బాధితులకు ఆరోగ్య పరీక్షలు, సేవలు చేస్తూ సాయంత్రం 4 గంటలకు వరకు వైద్యులు పల్లెనాడి పడుతున్నారు.
- జనరల్ అవుట్ పేషెంట్‌లకు సేవలు
- బీపీ, షుగర్, ఊబకాయం లాంటి జీవనశైలి జబ్బుల కేసుల ఫాలోఅప్
- గర్భిణులకు యాంటినేటల్ చెకప్స్, బాలింతలకు పోస్ట్‌నేటల్ చెకప్స్, ప్రసవానంతర సమస్యల ముందస్తు గుర్తింపు
- చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చిన లోపాల గుర్తింపు
- రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు, చిన్న పిల్లలకు వైద్యం
- వైఎస్సార్ఆర్ ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ చేసుకున్న రోగులు, క్యాన్సర్, ఇతర దీర్ఘకాలిక జబ్బులతో మంచానికే పరిమితమైన వారికి, వృద్ధులకు ఇంటి వద్దే వైద్యం.
- పాలియేటివ్ కేర్
- తాగునీటి వనరుల్లో క్లోరినేషన్ నిర్ధారణ
- ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు వైద్య పరీక్షలు
- బీపీ, షుగర్లకు సైతం వైద్యపరీక్షలు.. ఉచితంగా మందులు
- పీహెచ్‌సీ లేదా టెలిమెడిసిన్ సెంటర్ వైద్యులకు ఫోన్ చేసి రోగులతో మాట్లాడించి చికిత్స



చిత్తూరు : ఫ్యామిలీ ఫిజీషియన్‌లో సేవలు అందిస్తున్న వైద్య సిబ్బంది

ఊర్లకే వచ్చి మందులిస్తున్నారు



గతంలో చిన్న పాటి రోగానికి కూడా మందుల కోసం 5 కిలోమీటర్లు పరుగెత్తేవాళ్లం. ఇప్పుడు ఊర్లోనే ఫ్యామిలీ డాక్టర్ వచ్చి చికిత్సలు అందిస్తున్నారు. అన్ని రకాల మందులు ఇస్తున్నారు. నెలకు రెండు సార్లు డాక్టర్లు వస్తున్నారు. ప్రయాణ ఖర్చులు, వ్యయప్రయాసాలు తప్పాయి.

–దేవ, చిన్నతయ్యూరు(ఎస్ఆర్‌పురం)

నాణ్యమైన వైద్యం



ఉన్న ఊళ్లోనే గ్రామీణులకు నాణ్యమైన వైద్యం అందుతోంది. ఇది వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ వల్లే సాధ్యమైంది. గతంలో వైద్యం కోసం మండల కేంద్రానితో, జిల్లా కేంద్రానికో వెళ్లేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఊళ్లోనే సేవలు అందుతున్నాయి. ఇది చాలా మంచి పరిణామం.

–డాక్టర్ ప్రభావతి దేవి, డీఎంఅండ్‌హెచ్, చిత్తూరు

ఉమ్మడి జిల్లా వివరాలు

పీహెచ్‌సీలు	106
హెల్త్ క్లినిక్‌లు	903
ఫ్యామిలీ ఫిజిషన్‌లు	198
104 వాహనాలు	78

వైద్యసేవలు పొందిన వారు

జనరల్ ఓపీ	5,25,674
ఏఎన్‌సీ	26,847
పీఎన్‌సీ	18,654
రక్తహీనత	3,546
బీపీ	62,143
షుగర్	61,873
క్యాన్సర్	2,409



గణనాథుని దర్శనానికి 5 గంటలు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. భక్తులు పోటెత్తడంతో వినాయకస్వామి దర్శనానికి ఐదు గంటల సమయం పట్టింది. ఉదయం నుంచి కంపార్ట్‌మెంట్‌లు, క్యూలు నిండిపోయి ఆరు బయట వరకు భక్తులు బారులు తీరారు. భక్తులు త్వరితగతిన దర్శనం చేసుకునేలా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

■ **Last Chance:** 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry.9381287629

ONE SITTING

■ Direct 10th, Inter one Sitting, B.A, B.Com, B.Sc, BBA, B.Tech, M.A, M.Com, M.Sc, MBA, MCA, Distance Education, Tirupati, 7416478396, 7416478395.

PARAMEDICAL

■ B.Sc Nursing, BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395.

Real Estate

LEASE / RENT

■ రేణిగుంట, ఓల్డ్ చెక్‌పోస్ట్,Opp.శ్రీనివాస జూనియర్ కాలేజ్,4ఫ్లోర్స్ ప్రతి ఫ్లోర్4,000sft. పార్కింగ్ సౌకర్యం కాలేజీలు,హాస్పిటల్స్, షాపింగ్‌మాల్స్ అనుకూలం. 9849268970, 9912032550.

PLOTS FOR SALE

■ 12వేలకే అంకణం నేషనల్ హైవే కి అనుకొని ఏర్పేడు, పల్లంపేట దగ్గర దివ్యా గార్డెన్‌లో ఎర్రచందనం చెట్లతో ఫైనల్ అప్రూవ్ ప్లాట్లు డైరెక్ట్ ఓనర్, 9502774175, 7995992114.

వాలుగులైన్ల ప్రకటనకు రూ. :375/-
అదనపు లైనుకు రూ. : 90/-
Contact
9705444178
9951602970

Services

MOBILE SERVICE

■ **Mobile Service:** Samsung, Realme, Oppo, Redmi, Apple, All Contact Cell: 9494208296.

TOURS and TRAVELS

■ ఇండియన్ రైల్వే టూర్ రైల్ సమర్పించు పాండురంగ దర్శన్ పండరీపూర్, షిర్డీ, శనిశింగనాపూర్ & మంత్రాలయం, 6 రోజుల యాత్ర, భోజనం, వసతి, టూర్ మేనేజర్, సెక్యూరిటీ గల ప్యాకేజీ ధర: SL: 10,950/-, 3 AC: 13,950/- తేది:10.08.2023, బోర్డింగ్ పాయింట్: చిత్తూరు, తిరుపతి, కడప, గుంతకల్లు, మరిన్ని వివరాలకు సంప్రదించండి: 7876101010, 9384803557, www.railtourism.com

Wanted

■ A Leading Hospital in Tirupathi Urgent Required Clinical Pharmacist, Quality Executive, Infection Control Nurse (ICN), Female Jr. Accountant, Nursing Superintendent, Store Incharge, House Keeping Staff, House keeping Supervisor, Security Staff, Security Supervisor, Marketing Executives interested Candidates Contact : Sankalpa Super Speciality Hospital, 9581718191.

■ ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నెల్లూరు, ఆత్మకూరు, కావలిల నుండి నూతనంగా ప్రారంభించబడిన NGN Health Care India Pvt Ltd తరపున ఫార్మా కంపెనీలో వర్క్ చేయుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు కావలెను. జీతం, TA & DAలు ఇవ్వబడును. 90108 45117, 90108 45118.

■ ప్రముఖ గ్లోబల్ కంపెనీలో పార్ట్ / ఫుల్ టైం వర్క్ చేస్తూ ప్రతినెల 25 వేల పైన సంపాదించవచ్చు. అర్హత : ఇంటర్ పైన, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్, స్టూడెంట్స్ మరిన్ని వివరాలకు : 88808 48112

■ కొత్తగా స్థాపించిన మా కంపెనీ నందు పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. Work from Home కూడా అందుబాటులో ఉంది. P/T-8000/-, F/T-20,000/-. ✆ 88856 63813

■ **Wanted** 1)Marketing Vice Principal. Salary: 20k to 21k, 2)Class Incharges, Salary: 12k, Only Mens Qualification Any Degree, Age: 25 to 45. Experienced & Married Persons Preferable. Job Location: Tirupathi. Contact: 7036316858, 8978180843

■ ప్రముఖ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 9346276788.

■ ప్రముఖ గ్లోబల్ సంస్థకు మాయొక్క మొబైల్ ద్వారా సమాచారం పంపుతూ వారం వారం అధిక ఆదాయం సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. 95736 33520, 90596 33520.

■ కష్టమైనది కాదు.VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP& డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/-, ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్: 7993583999

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను.ఫ్రీ వసతి+ భోజనం. జీతం: 18K ఏజెంట్ కమీషన్. 3K. Ph: 9848571888

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సర్కార్ బడుల్లో డిజిటల్ పాఠాలు

ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకొస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ హంగులు సమకూర్చి అంతర్జాతీయ ప్రమాణాలను కల్పిస్తోంది. దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ విద్యారంగంలో పూర్తిస్థాయి సంస్కరణలకు నాంది పలికిన రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ చరిత్ర సృష్టిస్తోంది. ఇందులో భాగంగా ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ (ఐఎఫ్‌పీ)లు, స్మార్ట్ టీవీలను ఏర్పాటు చేసి విద్యార్థులకు సరికొత్త విద్యా బోధనలు అందుబాటులోకి తెస్తోంది. ఇందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది.

- ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలతో విద్యాబోధన
- జిల్లాలో తొలి విడతలో 418 పాఠశాలల ఎంపిక
- స్కూళ్లకు చేరిన సాంకేతిక ఉపకరణాలు
- 5,971 మంది ఉపాధ్యాయులకు శిక్షణ



పుత్తూరులో డిజిటల్ పాఠాలపై శిక్షణ (ఫైల్)



పుత్తూరుకు చేరిన ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలు

పుత్తూరు రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు సైతం ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొనేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం డిజిటల్ హంగులు సమకూరుస్తోంది. బ్లాక్ బోర్డుపై చాక్‌పీస్‌తో రాస్తూ పాఠ్యాంశాలు బోధించే పద్ధతి కనుమరుగు కానుంది. రానున్న రోజుల్లో పూర్తిగా డిజిటల్ పద్ధతుల్లో బోధన కొనసాగనుంది. ఇందుకు అనుగుణంగా హైస్కూల్స్‌లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ ద్వారా, ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ టీవీల ద్వారా బోధన చేస్తారు. వాటికి ఇంటర్నెట్‌ను అనుసంధానం చేయనున్నారు. అలాగే బైజూస్ కంటెంట్‌తో పాఠాలు బోధిస్తారు. తద్వారా పాఠ్యాంశాలు అనేక ఉదాహరణలతో విస్తృతమైన రూపకల్పనలతో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధనలు ఉంటాయి. ఫలితంగా అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సైతం పోటీపడే అవకాశం ఏర్పడుతుంది.

యుద్ధప్రాతిపదికన పరికరాల ఏర్పాట్లు

చిత్తూరు జిల్లాలో ఇప్పటికే ఎంపికైన పాఠశాలలకు ఐఎఫ్‌పీ, స్మార్ట్ టీవీలు, ఇతర సాంకేతిక ఉపకరణాలు చేరాయి. ఇకపై తరగతి గదుల్లో ఆధునిక పద్ధతుల్లో విద్యా బోధనలు ప్రారంభం కానున్నాయి. జిల్లాలో తొలి విడతగా 418 పాఠశాలను ఎంపిక చేయగా, ఇందులో 160 హైస్కూల్స్‌లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ (ఐఎఫ్‌పీ)లు, 258 ప్రాథమిక పాఠశాలల్లో స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు ఉపకరణాలు ఆయా పాఠశాలలకు చేరాయి. వాటికి అవసరమైన ఇతర పరికరాలను సైతం యుద్ధ ప్రాతిపదికన పాఠశాలలకు చేర్చేందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ

డిజిటల్ పరికరాల వినియోగంపై తొలి విడత శిక్షణకు జిల్లాలో 5,971 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన కళాశాలల్లో, పాఠశాలల్లో 40 మందిని ఒక బ్యాచ్‌గా ఏర్పాటు చేసి రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో 4,993 మంది తరగతులకు హాజరై శిక్షణ పొందారు.

ఇక అర్థవంతంగా బోధన



విద్యార్థులకు సులభతరంగా పాఠాలు అర్థమయ్యేందుకు డిజిటల్ బోధనలు ఎంతగానో దోహదపడుతాయి. పాఠశాలల్లో వీటి వినియోగం గొప్ప మార్పుకు సంకేతం. తొలి విడతలో ఎంపికైన పాఠశాలలకు డిజిటల్ ఉపకరణాలు చేరాయి. ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు పూర్తయ్యాయి. ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో తీసుకొస్తున్న ఈ మార్పుతో మంచి ఫలితాలు వస్తాయని ఘంటాపథంగా చెప్పగలం.

– సి.విజయేంద్రరావు,డీఈఓ, చిత్తూరు

బాబు స్క్రిప్ట్ చదవడమే పవన్ అజెండా



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

గంగాధరనెల్లూరు: జనసేన పార్టీకి మెనిఫెస్టో అంటూ ఏమీలేదని, చంద్రబాబు, రామోజీ స్క్రిప్ట్ చదవడమే పవన్ కల్యాణ్ అజెండా అని ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి తీవ్రంగా విమర్శించారు. ప్రజలంతా కోరుకుంటున్న వలంటీర్ల వ్యవస్థపై క్యారెక్టర్ లేని పవన్ కల్యాణ్ విషం కక్కడంపై ప్రజలు ఏవగించుకుంటున్నారని, సినిమా జీవితాన్ని జీర్ణించుకుని పెళ్లిళ్లు చేసుకోవడంలో మిన్నేగానీ.. రాజకీయ జ్ఞానంలో పవన్ సున్న అని ఆరోపించారు. ఆదివారం వేల్కూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలాంటి రాజకీయ అనుభవం లేకుండా, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారి సువర్ణపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించడం తగదని తెలిపారు. ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించడమే లక్ష్యంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థలను తీసుకు వచ్చి ఇంటి ముంగిటే పాలన అందిస్తూ గాంధీ కలలు గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగనన్న తీసుకు వచ్చారని తెలిపారు. పలు పెళ్లిళ్లు చేసుకున్న పవన్ కల్యాణ్ మహిళల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఎద్దేవ చేశారు. కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా సంక్షేమాలు అందిస్తుంటే వెన్నుపోటుకు కేరాఫ్ అయిన చంద్రబాబు, పవన్ అవాస్తవ ఆరోపణలతో అభివృద్ధి నిరోధకులుగా మారారని అన్నారు. ప్రజలంతా సీఎం జగనన్న వెంటే ఉన్నారని, జగన్‌మోహన్‌రెడ్డి 30 సంవత్సరాలు సీఎంగా ఉండాలని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM, TIRUPATI
(WOMEN'S UNIVERSITY)
e-Procurement Short Tender Notice

Roc.No.14/SPMVV/E.S/A2/2023-24 Date: 21.07.2023

Short Tenders are invited for Two Civil Works in Sri Padmavati Mahila Visvavidyalayam, Tirupati

Bid document downloading start date	: 24.07.2023 at	03.00 P.M
Bid document downloading end date	: 31.07.2023 at	03.30 P.M
Last date & time for receipt of Bids	: 31.07.2023 up to	04.00 P.M
Price bid (Financial bid) opening Date	: 31.07.2023 at	05.00 P.M

Further details can be seen at Ap E-procurement plot form in and University website: www.spmvv.ac.in

REGISTRAR

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి





హాజరైన న్యాయమూర్తులు,మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు

చిత్తూరు అర్బన్: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు ఆదేశించారు. ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లాలోని న్యాయమూర్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తేనే కక్షిదారులకు సత్వరన్యాయం అందుతుందని తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇప్పటికే లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్నామని, దీంతోపాటు పెండింగ్ కేసులను త్వరితగతిన విచారించి తీర్పులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కక్షిదారులకు న్యాయశాఖ మరింత చేరువకావాలని ఆదేశించారు. అనంతరం కోర్టుల వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులపై జడ్జిలతో మాట్లాడారు. కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కరుణ కుమార్, రమేష్, శ్రీదేవి, శాంతి, తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి, పుత్తూరు, పీలేరు, పలమనేరు, పుంగనూరు, మదనపల్లె న్యాయస్థానాల ప్రిన్స్‌పల్ జిల్లా అదనపు జడ్జిలు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు దరఖాస్తులు

చిత్తూరు కలెక్టరేట్ : పోటీ పరీక్షల ఉచిత శిక్షణకు అర్హత, ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా సోషల్ వెల్ఫేర్ డీడీ రాజ్యలక్ష్మి తెలిపారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా స్టడీ సర్కిళ్లలో పోటీ పరీక్షలకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్ష విధానంలో అభ్యర్థులను ఎంపిక చేస్తారన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలకు విశాఖపట్టణంలో, గ్రూప్–1 పరీక్షలకు విజయవాడలో, గ్రూప్–2 పరీక్షలకు తిరుపతిలో శిక్షణ ఇస్తారని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వార్షిక కుటుంబ ఆదాయం రూ.6 లక్షలకు మించకూడదన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు apstdc.apcfss.in వెబ్‌సైట్‌లో ఆగస్టు 5లోపు దరఖాస్తు చేసుకోవాలని డీడీ పేర్కొన్నారు.



ప్రత్యేక సంచిక
ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. రాష్ట్ర వైస్ చైర్మన్, డైరెక్టర్ శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు

జగనన్న జెండా..
విజయానికి అజెండా!

వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి జగనన్న వెంటే పయనిస్తూ. అధినేత అడుగులో అడుగు వేస్తూ.. కష్టనష్టాల్లో తోడుగా నడుస్తూ.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ.. కార్యకర్తలకు అండగా నిలబడుతూ.. నమ్మకంగా పార్టీ జెండాను మోస్తూ.. జన హితమే అజెండాగా ముందడుగు వేస్తూ.. అవిశ్రాంతంగా.. అహర్నిశలు శ్రమిస్తున్న బడుగుల బంధువు ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానందరెడ్డి. నేడు ఆయన పుట్టినరోజు నేపథ్యంలో ప్రత్యేక కథనం.

- పేదల అభ్యున్నతే లక్ష్యంగా సేవలు
- విద్యార్థులకు చేయూత.. రైతులకు ఆర్థిక భరోసా
- యువతకు ఉద్యోగావకాశాల కల్పన
- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్న విజయానందరెడ్డి


సీఎం జగన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న విజయానందరెడ్డి


రంజాన్‌తోఫా పంపిణీలో మంత్రి పెద్దిరెడ్డి, విజయానందరెడ్డి

చిత్తూరు అర్బన్: వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి.. ఈ పేరే ఆయన బలం. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేదల కోసం రూపొందిస్తున్న సంక్షేమ పథకాలే ఆయనకు ఆదర్శం. అందుకే నిత్యం జనంలో ఉంటూ, ప్రజల మంచి కోసం పరితపిస్తుంటారు. ఆయనే చిత్తూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏపీఎస్‌ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ ఎంసీ.విజయానందరెడ్డి. సోమవారం విజయానందరెడ్డి జన్మదినం నేపథ్యంలో ప్రత్యేక కథనం..

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో విజయానందరెడ్డికి 13 ఏళ్ల ప్రత్యేక అనుబంధం ఉంది. 2009లో వైఎస్.జగన్ పార్లమెంటు సభ్యులుగా ఎన్నికయ్యేనాటికి విజయానందరెడ్డికి మంచి పరిచయాలు ఉన్నాయి. ఓదార్పుయాత్ర చిత్తూరు జిల్లాకు వచ్చినపుడు విజయానందరెడ్డి ఆయన వెంటే నడిచారు. నాటి ఉమ్మడి ఆంధ్ర ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి రేణిగుంటకు వస్తున్నారని తెలిసి దాదాపు 200 మందితో నిరసన వ్యక్తంచేసి పోలీసులచేత లాఠీ దెబ్బలు తిన్నారు. వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి తొలిసారి చిత్తూరు నగరంలోని కలెక్టరేట్ కూడలి వద్ద రైతు పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించినపుడు అక్కడ ఏర్పాట్లన్నీ విజయానందరెడ్డి పర్యవేక్షించారు. జిల్లాలో తొలి వైఎస్సార్ కాంస్య విగ్రహాన్ని కొత్తపల్లె మిట్టలో ఏర్పాటు చేశారు. నాటి టీడీపీ ప్రభుత్వం విజయానందరెడ్డిపై తప్పుడు కేసులు పెట్టినా బెదరలేదు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఆయన ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి స్ఫూర్తి చెందారు. సేవే తన మార్గమంటూ ఆయన బాటనే ఎంచుకున్నారు. నాలుగేళ్లుగా చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్‌కు మార్కెట్ గేటు రుసుమును దాదాపు రూ.3 కోట్లు చెల్లించారు. చిత్తూరు నగరంలో వ్యాపారం చేసుకునే ఏ ఒక్కరైతు, చిరు వ్యాపారి గేటు రుసుం చెల్లించకుండా ఆ మొత్తాన్ని తానే భరించారు. 35 మంది నిరుపేద విద్యార్థులకు ఎల్‌కెజీ నుంచి నుంచి బీ.టెక్, ఎంసీఏ వరకు తానే ఫీజు భరిస్తూ ఉచిత విద్య అందిస్తున్నారు. వీరిలో ఐదుగురిని విదేశాల్లో చదివిస్తుండడం గమనార్హం.

నిరుపేదలకు ఉచిత తోపుడు బండ్లు

తన రాజకీయ గురువుగా ఉన్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఉన్న అభిమానంతో దాదాపు రూ.2 కోట్లు ఖర్చుచేసి నిరుపేదలకు ఉచిత తోపుడు బళ్లు, బంకు అంగడి, కిరాణా దుకాణాలు పెట్టించారు. చిత్తూరులోని పీవీకేఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో రూ.30 లక్షలతో పిరమిడ్ ధ్యాన మందిరం, యువతను క్రీడల్లో ప్రోత్సహిస్తూ పీఎల్‌ఆర్-వీఎస్‌ఆర్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తూ మూడేళ్లలో రూ.3 కోట్లు ఖర్చు చేసి భారీ ప్రైజ్ మనీకూడా ఇస్తున్నారు. రెండేళ్లుగా 9500 ముస్లిం కుటుంబాలకు రూ.4 కోట్ల వ్యయంతో రంజాన్ తోఫా, కరోనా సమయంలో క్వారైంటెన్‌లో ఉన్న బాధితులకు ఉచితంగా 500 ఫ్యాన్లు వితరణ, నెల పాటు ఉచిత భోజన వసతి, తిరుపతి కేంద్రంగా జరిగిన నిడ్జం క్రీడలకు నాటి కలెక్టర్‌కు రూ.20 లక్షల చెక్కును అందించారు. ఇక వరదలు వచ్చి పలురోడ్లు దెబ్బతింటే తన సొంత నిధులతో చిత్తూరు ఓవర్ బ్రిడ్జిని బాగుచేయించారు. గుడిపాల, చిత్తూరు రూరల్ మండలాల్లో ప్రజలకు ఉచిత శుద్ధినీటి ప్లాంట్లను ఏర్పాటు చేశారు. చిత్తూరులో వరదలు వచ్చిన వేళ.. తానున్నానంటూ నిత్యావసర వస్తువులు అందచేశారు. ఊపిరి ఉన్నంత వరకు జగనన్న వెంట నడవడమే తప్ప మరేమీ తనకు తెలియదంటున్నారు.

ఐటీ హబ్

చదువుకున్న యువతకు ఉన్న ప్రాంతంలోనే విద్యావకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో దేశంలోనే తొలిసారిగా ఓ మారుమూల పల్లెటూర్లో ఐటీ హబ్ కంపెనీ రావడంలో విజయానందరెడ్డి కీలక పాత్ర పోషించారు. స్మార్ట్ డీవీ కంపెనీని చిత్తూరు నగరానికి 6 కి.మీ దూరంలో ఉన్న కొట్టార్లపల్లె వద్ద నిర్మించడానికి కృషి చేసిశారు. స్మార్ట్ డీవీ కంపెనీ చైర్మన్ దీపక్ తలను ఒప్పించి ఐటీ కంపెనీ ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ దాదాపు 4,500 మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించనున్నారు.


కొట్టార్లపల్లె వద్ద నిర్మిస్తున్న స్మార్ట్ డీవీ ఐటీ కంపెనీ



చిత్తూరులో పార్లమెంటు ప్యానల్ స్పీకర్ మిథున్‌రెడ్డి చేతులు మీదుగా రంజాన్ తోఫాను అందచేస్తున్న విజయానందరెడ్డి


నిరుపేదలకు తోపుడు బండ్లు పంపిణీ చేస్తున్న ఏపీఎస్‌ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ విజయానందరెడ్డి


జగనన్నే స్ఫూర్తి

జగనన్న సైన్యంలో నేనో సైనికుడిని. నాలాంటి సామాన్య కార్యకర్తను గుర్తించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రస్థాయి పదవి ఇచ్చారు. ఆయనే నాకు స్ఫూర్తి. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అనుక్షణం వెన్నంటే ఉంటూ నన్ను ప్రోత్సహిస్తున్నారు. చిత్తూరు ప్రజల ఆశీస్సులు తప్ప మరేమీ కోరుకోను. నాకు నీడనిచ్చిన వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతా. ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తా.

– ఎంసీ విజయానందరెడ్డి,
ఆర్టీసీ వైస్ చైర్మన్




మా ఆత్మీయ మిత్రునికి
జన్మదిన శుభాకాంక్షలు
సమాజసేవాతత్పరతను మదినిండా
నింపుకున్న జనహృదయనేత..
ఆత్మీయతతో కూడిన పలకరింపు...
అభిమానపూర్వక ఆదరణ..
పట్టుదలకు నిబద్ధతకు చిరునామా...
నవతరం ఉత్సాహానికి ఊపిరిలూదే యువ ప్రతినిధిగా..
ఆకాశమంత ప్రజాభిమానికి అత్యంత చేరువైన,
మా ఆత్మీయ మిత్రుడు
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి గారికి
నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
మీరు మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని
మనసారా కోరుకుంటూ...
మీ ప్రియ మిత్రుడు...
HAPPY BIRTHDAY
PROP: Y.NARASIMHA
LNS CONSTRUCTIONS
BHATI INFRA, HYDARABAD


జన్మదిన శుభాకాంక్షలు
అపదలో నేను ఉన్నాను అని వెన్నంటే వుండే
గొప్పవ్యక్తి, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి
మా శ్రేయోభిలాషి, అందరి మంచి కోరే వ్యక్తి
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి గారికి
మా హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు.
DYNAMIC LEADER
With
Best Compliments from
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి గారు
రాష్ట్ర వైస్ చైర్మన్, డైరెక్టర్ APSRTC (క్యాబినెట్ హోదా)
జిల్లా వై.ఎస్.ఆర్.సీ.పీ., ప్రధాన కార్యదర్శి, చిత్తూరు
GUHAN AND RETESH
Directors


జననేతకు జన్మదిన
శుభాకాంక్షలు
మంచి మనసున్న మనిషి,
మృధు స్వభావి, ఆపదలో వెన్నంటే వుండే
గొప్పవ్యక్తి , మాకు అత్యంత ఆప్తులు ,
మా శ్రేయోభిలాషి అందరి మంచి కోరే వారు
మన ప్రియతమ నాయకులు
గౌ॥ శ్రీ యం.సి. విజయానంద రెడ్డి గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
మీరు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో
జరుపుకోవాలని మనసారా
కోరుకుంటూ....
LEADER
శ్రీ ఎం.సి.విజయానంద రెడ్డి గారు
రాష్ట్ర వైస్ చైర్మన్, డైరెక్టర్ APSRTC
క్యాబినేట్ హోదా
జిల్లా వై.యస్.ఆర్.సీ.పీ.
ప్రధాన కార్యదర్శి, చిత్తూరు
Happy Birthday
LEADER
ఎ.మునిరాజులు రెడ్డి
ఎం.పి.పి., జి.డి.నెల్లూరు
హరిబాబు
వైస్ ఎం.పి.పి., జి.డి.నెల్లూరు
శంకర్
చిన్న
జెజె
ఎ.రుద్రా రెడ్డి
గ్రానైట్స్


జననేతకు
జన్మదిన
శుభాకాంక్షలు
నిగర్వి, నిరాడంబరులు,
మా ఆత్మీయులు, శ్రేయోభిలాషి
అత్యంత ఆప్తులు , ప్రజల మనిషి
శ్రీ ఎం.సి.విజయానందరెడ్డి
రాష్ట్ర వైస్ చైర్మెన్, డైరెక్టర్,
APSRTC క్యాబినెట్ హోదా గారికి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
వీరు ఇలాంటి జన్మదినోత్సవాలు
మరిన్ని జరుపుకోవాలని ఆ కలియుగ దైవం
శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య ఆశీస్సులు
మీ పై ఎల్లవేళలా ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు
పొందాలని కోరుకుంటూ...
With Best Compliments from
R.SACHIN PRAKASH
Managing Director.